శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఉదయగిరి వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జిగా మేకపాటి రాజారెడ్డి



**ఉదయగిరి జూన్ 27 ప్రభాతవార్త** సుధీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన మేకపాటి కుటుంబం నుండి అందరు రాజారెడ్డిగా పిలవబడే మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస పార్టీ సమన్వయకర్తగా నియమిస్తు వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఆయన అభిమానలు అభినందనలు తెలిపారు. మేకపాటి అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో గత కొంతకాలంగా ఉన్న ఉత్కంఠతకు తెరపడింది.

## కావలిలో వైసిపి నేతల రౌడీయిజాన్ని అణిచివేస్తా




**కావలి జూన్27 ప్రభాతవార్త** కావలి ప్రాంతంలో వైసిపి రౌడీయిజాన్ని ఉక్కుపాదాలతో అణిచివేస్తామని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి మున్సిపాలిటి పరిధిలోని 6వవార్డు వెంగయ్యగారిపాలెంలో వైసిపి నాయకుల మారాణాయుధాల దాడిలో గాయపడ్డవారిని కావలి ఏరియా వైద్యశాలలో మాలేపాటి పరామర్శించారు. దాడిలో గాయపడ్డ బాధితులను చూసి ఆయన చలించి ఉద్వేగానికి లోనయి మాట్లాడారు. కావలి ప్రాంతం ప్రశాంతతకు నిలయమన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో ఈ ప్రాంతంలో ప్రశాంతత కరువైందన్నారు. ప్రశ్నిస్తే దాడులు తప్పుడు కేసులు పెట్టి కావలిలో భయానక వాతావరణానికి వైసిపి నేతలు తెరదించారన్నారు. వెంగయ్యగారిపాలెంలో బెల్ట్‌షాపుల నిర్వహణను ఆపాలని ప్రశ్నించినందుకు టిడిపి సానుభూతిపరులు ముసలయ్య, వెంకయ్య, సుజాత, అరుణ, ప్రసాద్, తదితరులపై వైసిపి నాయకులు కళ్లల్లో కారంచల్లి కత్తులు, రాడ్లు, సుత్తులతో దాడులు చేశారు. ఇది ఎంత దారుణమన్నారు. ఇటువంటి సంఘటనలు కావలిలో గతంలో జరగలేదన్నారు. వైసిపి పాలనలో దాడులు అధికమయ్యాయన్నారు. వైసిపి దౌర్జన్యాలకు అడ్డూఆపూ లేకుండా పోయాయన్నారు. రౌడీయిజాన్ని ఉక్కుపాదాలతో అణిచివేసి కావలి నియోజకవర్గంలో ప్రశాంతత కల్పిస్తూ పూర్వ వైభవాన్ని కల్పించడమే తన లక్ష్యం, ధ్యేయమంటూ మాలేపాటి అన్నారు. వెంగయ్యగారిపాలెం ప్రజలకు, బాధితులకు ఆయన భరోసా ఇచ్చారు. నేనున్నాను భయపడక్కరలేదన్నారు. ఈ సంఘటనలో పోలీసులు సక్రమంగా వ్యవహరిస్తూ దాడులు చేసిన వైసిపి నాయకులపై కఠిన చర్యలు గైకొనాలని కోరారు.

## ట్రాక్టర్‌ని ఢీకొని వ్యక్తి మృతి



**కలువాయి జూన్ 27 ప్రభాతవార్త** బ్రతుకు జీవనాధారం కోసం ఆదూరుపల్లి నుండి కేశమనేనిపల్లికి సామగ్రి తీసుకొని వెళ్లితు చవటపల్లి సమీపంలో ఆగివున్న ట్రాక్టర్‌ని బైకులో వస్తు ఢీకొనడంతో ఒవ్యక్తి అక్కడిక్కడ మృతి చెందాడు.

పోలీసుల కధనం మేరకు కలువాయి మండలం కేశమనేనిపల్లికి చెందిన సంకల ఈశ్వరయ్య (52)ఆదూరుపల్లి గ్రామం నుండి సవటపల్లికి సామగ్రి తీసుకొని మోటార్‌బైకు మీద కేశమనేనిపల్లికి వచ్చే మార్గంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ని అక్కడిక్కడే మృతి చెందాడు. ఆదూరుపల్లి నుండి కలువాయివైపు ఇటుకల లోడుతో వస్తున్న ట్రాక్టర్ పంచర్ అవడంతో రోడ్డు మీద ఆగివున్న ట్రాక్టర్‌ను చీకటిగా ఉండడంతో ఎదురుగా ఉన్న వాహనాన్ని గుర్తించి లేక ట్రాకర్ ట్రక్కును ఢీకొని మృతి చెందాడు. కలువాయి ఎస్ఐ మహేంద్ర సంఘటనా స్దలానికి చేరుకొని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ నేరగాళ్ల ముఠా కటకటాల్లోకి





**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త** నకిలీ వేలిముద్రలతో నగదు దోపిడీకి పాల్పడే సైబర్ నేరగాళ్ళ ఆటకట్టించిన నెల్లూరు జిల్లా పోలీసులు, నెల్లూరు రూరల్ స్టేషన్‌కు అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి ముద్దాయిలను గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. టెర్నాలజీ తెలియని వారిని టార్గెట్ చేసి టెక్నాలజీని ఉపయోగించి నగదు కాజేసిన 10 మంది కంత్రీలను అరెస్టు చేశారు. అరెస్టు కాబడిన పదిమంది ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశపెట్టి వారి వద్ద నుంచి 52.25లక్షల రూపాయల నగదు సీజ్ చేసి వివరాలను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సైబర్ నేగాళ్ళ పట్ల అప్రమత్తంఆ ఉండాలని, ఎవరైనా సైబర్ నేరాల వల్ల ఇబ్బంది పడ్డ బాధితులు ఎవరైనా ఉంటే 1930కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తతతో తమ ఆధార్ బయోమెట్రిక్‌ని లాక్ చేసుకుని అవసరం ఉన్నప్పుడు మాత్రమే అన్‌లాక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్, రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటే వెంకటగిరిలో పోటీచేయ్.. చూసుకుందాం

### ఆనంకు నేదురుమల్లి సవాల్



**గోనుపల్లి(రాపూరు), జూన్27ప్రబాతవార్త** నీకు దమ్మువుంటే వెంకటగిరిలో పోటీ చేయి నువ్వా..నేనా తెల్చుకుందామంటూ వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదరుమల్లి రాంకుమార్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం రాపూరు మండలం గోనుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంల ఆయన మాట్లాడుతూ రామనారాయణ రెడ్డిని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ పోలుబోయిన అనీల్ కుమార్‌లు అక్కడ పోటీ చేస్తే ఓడిస్తామని సవాల్ విసురుతున్నారని నువ్వు అక్కడదాక ఎందుకు ప్రస్తుతం నువ్వు ప్రాతినిధ్యం వహిస్తున్న వెంకటగిరిలో నామీద పోటీ చేయి అని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రిపై అనేక విమర్శలు చేసినప్పటికి ఆయన దయ తలచి పార్టీ టిక్కెట్ ఇచ్చి ఎమ్మెల్యేను చేస్తే మంత్రి పదవి ఇవ్వలేదన్న భాదతో ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

తనకు రాజకీయ అనుభవం లేదని అంటున్నారని తాను తన తండ్రి పోటీ చేసిన ప్రతి నియోజకవర్గంలో కూడా తిరిగి అక్కడ గెలుపుకు కృసి చేసినట్లు గుర్తు చేశారు. నియోజకవర్గంలో దోపడికి పాల్పడి ఆయన అనుచరుల ద్వారా ప్రభుత్వ సోమ్మును దోచుకుతిన్నారని ఆనంను ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికలలో ప్రజలు ఆనంకు బుద్ధి చెపుతారని ఆయన విమర్శించారు.

యంఎల్‌సీ మేరిగ మురలీధర్ మాట్లాడుతూ ఈ పర్యాయాం ఎన్నికలలో పార్టీకి ద్రోహం చేసిన ఆనం రామనారాయణ రెడ్డికి ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. ఈ సమావేశంలో పెంచలకోన దేవస్ధానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, వైసిపి నాయకులు బత్తిన పట్టాబి రామి రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, ఏయంసీ వైస్ చైర్మన్ జి.వెంకటేశ్వర్లు, రాపూరు మండల కోఆప్షన్ సయ్యద్, మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, రాపూరు సోసైటీ బ్యాంకు డైరెక్టర్ కేతా చినవెంకురెడ్డి, సిద్దవరం యంపీటీసి పోలంరెడ్డి పెంచల రెడ్డి, ఎద్దల బాలక్రిష్ణా రెడ్డి తదితరులున్నారు.

# రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూన్27, ప్రభాతవార్త** జిల్లాలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగలవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ , జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌తో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, సర్వే ఇన్స్పక్టర్స్‌తో సమావేశమై జిల్లాలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పటిష్టంగా చేపట్టడంతో పాటు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళవారం రీసర్వే కార్యక్రమం అమలుపై సమీక్షించడం జరుగుతుందని, ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ రీసర్వే ప్రక్రియపై పూర్తిస్ధాయిలో అవగాహన చేసుకుని స్టేజీ వారి లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రీసర్వే ప్రక్రియలో రెవిన్యూ, సర్వేశాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే నిర్ధేశించిన గడువులోగా రీసర్వే కార్యక్రమం పూర్తికాగలదన్నారు. మిషన్ మోడలో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాల్సి న వుండగా, క్షేత్రస్ధాయిలో సర్వే అధికారులు అందుకనుగుణంగా పనిచేయడంలేదని జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రీసర్వే ప్రక్రియపై స్టేజీ వారీగా గడువులను నిర్ణయించడం జరిగిందని, రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పని చేసి నిర్ధేశించిన గడువులోపు పూర్తిచేసేలా రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఆత్మకూరు, కావలి, ఆర్.డి.ఓలు కరుణకుమారి, శీనానాయక్, జిల్లా సర్వే, ల్యాడ్ రికార్ట్స్ అధికారి హనుమాన్ ప్రసాద్, సర్వే ఇన్స్పక్టర్స్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెలవారీ నేర సమీక్ష నిర్వహించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త** నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసుఅధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి నిర్వహించారు. జిల్లాలో చోటు చేసుకున్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్షించి తగు సూచనలు అందించారు. శాంతి భద్రతలు పరిరక్షణ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ఎస్పీ,ఎస్టీ కేసుల నమోదు దర్యాప్తులో అలసత్వం వహించరాదని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల విషయంలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించిన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, ఫిర్యాదులపై చట్ట పరిధిలో సమగ్ర విచారణ జరపాలని, జవాబుదారి తనంతో అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని ఆయా స్టేషన్ల సిబ్బందికి సూచించారు. ఫోక్సో కేసులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు సంబంధిత కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసి, కేసుల దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్ లో అప్డేట్ చేయాలని స్పష్టం చేశారు. ప్రాపర్టీ కేసులు విషయంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రాపర్టీ కేసులను త్వరితగతిన చేదించి బాధితులు నష్టపోయిన సొమ్మును రికవరి చేసి వారికి న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్‌గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పీటీసీఎస్ఓ అండ్ రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్ పీసీ కేసులు ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డీపీఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూఎస్, ఎన్‌డీపీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. కీలక కేసుల్లో ఘటనా స్థలంలో ఆధారాలు సక్రమంగా శాస్త్రీయ పద్దతులలో సేకరించి దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, పెండింగ్ కేసుల చేధింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెలుకువలపై దిశానిర్దేశం చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో అధికారులతో కలిసి సంయుక్తంగా గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎస్‌హెచ్ఆర్‌సీ, ఎన్‌హెచ్ఆర్‌సీ ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, రాత్రి సమయంలో రెగ్యులర్ బీట్లతో వాహనాల తనిఖీ చేసి దొంగతనాలు, దోపిడీలు తదితర నేరాల నియంత్రణకు కృషిచేయాలని సూచించారు. విస్తృతంగా వాహన తనిఖీలు, డ్రంగ్ అండ్ డ్రైవ్ ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్ వంటికేసుల నమోదును చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు దోహదపడాలని, నిబందనలు పాటించని వారిపై జరిమానా విధించాలని ఆదేశించారు. మహిళా పోలీసులను సమన్వయం చేసుకుంటూ ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరుచుకోవడం వల్ల క్రైమ్ రేట్ తగ్గే అవకాశం ఉందని, ప్రజలకుఫేక్ లోన్ యాప్స్, సైబర్ నేరాలు, ఎల్‌హెచ్ఎంఎస్, దిశ యాప్ అవగాహన కల్పించాలని సూచించారు. గత మాసంలో ప్రతిభ కనపరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించి ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ హి, క్రైమ్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్, ఆయా సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్ వికాస్ మర్మత్




**నెల్లూరు కార్పొరేషన్, జూన్27, ప్రభాతవార్త** నగరపాలక సంస్థ పరిధిలోని స్ధానిక 14/1,14/2 బాలాజీనగర్, ఏ.సినగర్ వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్‌మర్మత్ మంగళవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా సచివాయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసుబోర్డు, హాజరు రిజిస్టర్, స్పందన రిజిష్టర్‌తోపాటు వివిధ సంక్షేమపథకాల రికార్డులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషరన్ సూచించారు. జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికీ చేరువయ్యేలా ప్రతి సచివాలయం సెక్రటరీ కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లానును అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు-నేడు పనుల పురోగతి, ఆస్థిపన్ను, యూజర్ చార్జిల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్ధేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం స్ధానిక డివిజన్‌లోని స్పందన ఫిర్యాదులను టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఫిర్యాదులను పూర్తిస్ధాయిలో విచారణ జరిపి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# రూరల్ పగ్గాలు కోటంరెడ్డికే - శ్రీధర్‌రెడ్డి అబ్దుల్‌అజీజ్ మధ్య సయోధ్య



**నెల్లూరు జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి బయటకి వచ్చిన నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డికి నెల్లూరు రూరల్ బాధ్యతలను అధిష్టానం అప్పగించింది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అగ్రనేతలు మంగళవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న మాజీ శాసనమండలి సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నివాసంలో సమావేశమై కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి షేక్ అబ్దుల్‌అజీజ్ మధ్య సయోధ్య కుదిర్చారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నిర్ణయంతో కోటంరెడ్డి, అబ్దుల్ అజీజ్‌ను కలిసి రూరల్ నియోజకవర్గంలో టీడీపీ గెలుపునకు కృషి చేయాలని అధిష్టానం ఆదేశించిందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, ఇన్‌చార్జ్ మంత్రి అమర్నాథ్‌రెడ్డి, మాజీఎమ్మెల్సీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. వారి సమక్షంలో పాత మిత్రులైన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ఒక్కటయ్యారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పగ్గాలను పూర్తిస్థాయిలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి అప్పగించడం జరిగిందని, నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ మాజీమంత్రి అమర్నాథ్‌రెడ్డి, పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర వెల్లడించారు. అనంతరం బీద నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా మాజీమంత్రి అమర్నాథర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ యువగళం పాదయాత్ర రాయలసీమ జిల్లాల్లో దిగ్విజయంగా విజయవంతం అయిందని, అలాగే ఈ జిల్లాలో అడుగిడిన మరుక్షణమే అధికారపార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు జగన్ చేస్తున్న వ్యతిరేక విధానాలను నచ్చక టీడీపీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందనే దానికి కొన్ని నిదర్శనాలు ఇవేనన్నారు. రూరల్‌లో పాదయాత్ర శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో విజయవంతం చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఇన్ని రోజులు పార్టీ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న అబ్దుల్‌ని చంద్రబాబు ఆదేశాల మేరకు జిల్లాలో ఆయన నాయకత్వంలో ముందుకు తీసుకువెళ్ళాలని, భవిష్యత్తులో పార్టీ ఆయనకి అన్ని రకాలుగా న్యాయం చేస్తామని చంద్రబాబు చెప్పడం జరిగిందన్నారు. అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ లోకేష్‌బాబు యువగళం ప్రారంభమైనప్పటి నుండి ఒక ఒరవడి ప్రజల్లో మార్పు ఒకవైపైతే, రాజకీయ నేతల్లో కూడా అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీలోకి నన్ను ఆహ్వానించి, యువగళం పాదయాత్ర విజయంతానికి బాధ్యత తీసుకోమని చెప్పినందుకు జిల్లా సీనియర్ నాయకులు సోమిరెడ్డి, నారాయణ, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, జిల్లా పరిశీలకులు అమర్నాథ్‌రెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖచ్చితంగా సోమిరెడ్డి చెప్పినట్లు కలిసి ఏకతాటిపై పనిచేస్తానని, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలని ప్రశ్నిస్తూ, ప్రజాసమస్యలని ప్రస్తావిస్తూ పాదయాత్ర చేస్తున్న లోకేష్‌కు జనం పోటెత్తున్నారన్నారు. పొంగూరు నారాయణ మాట్లాడుతూ సర్వేపల్లి, నెల్లూరు సిటీ, రూరల్‌లలో పాదయాత్ర విజయవంతం అయ్యేందుకు ఇక్కడ అజీజ్ ఆధ్వర్యంలో రూట్‌మ్యాప్‌పై చర్చించడం జరిగిందన్నారు. దేశంలోనే కాక రాష్ట్రంలో కూడా నెల్లూరు నగరాన్ని కోట్లాది రూపాయలతో నంబర్ వన్ సిటీగా చేశామని, టీడీపీ అధికారంలో ఉండగానే 85శాతం పనులను పూర్తిచేశామని, మిగతా 15శాతం పనులు మిగిలిపోయాయన్నారు. టీడీపీ ధ్యేయమే అభివృద్ధి చేయడమని, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు మిగతా పనులు చేయకుండా విమర్శలకు దిగడం సిగ్గుచేటన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం తధ్యమని మిగిలిన ఆపనులను వందకి వంద శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. లోకేష్ పాదయాత్ర ఒక ప్రభంజనం సృష్టిసుందన్నారు. చంద్రబాబు ఆదేశాలను పాటించడమే మా పనని, నేను కూడా ఒక కార్యకర్తనేనని పొంగూరు అన్నారు. సోమిరెడ్డి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రను జగన్‌లా ఫ్యాషన్‌షో చేసినట్లు చేయడం లేదని, రోజుకి 10కిలోమీటర్లు అయితే కడపలో టీడీపీ ఎమ్మెల్యేలు ఉండేది ముగ్గురని లోకేష్ ఎలా తిరుగుతాడో చూస్తామని వైసీపీ నేతలన్నారని లోకేష్ విజయవంతంగా పాదయాత్ర చేశాడన్నారు. ఈ భేటీలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, నగర ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కప్పిర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాపోలింగ్ బూత్ శక్తివంతమైనది



**బుచ్చి జూన్ 27 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ బోపాల్ నుండి నా పోలింగ్ బూత్ శక్తి వంతమైనది అనే కార  ్యక్రమంలో దేశంలోని బిజెపి కార్యకర్తలకు, పోలింగ్ బూత్ అద్యక్షులు,పోలింగ్ బూత్ కమీటిలు నిర్వహించాల్సి న కార్యక్రమాలు గురించి, వాటి యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు.ఈకార్యక్రమాన్ని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బిజెపి నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం నగర అద్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు ఆద్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9 సంవత్సరాల పాలనలో నిర్వహించన సేవా కార్యక్రమాలు గురించి గిరిజాహాల్ ప్రాంతంలో ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. నరేంద్రమోడికి మద్దతుగా 9090902024 పోన్ నెంబర్‌కి ప్రజలు మిస్డ్ కాల్ చేయమని కోరారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా బిజెపి పార్టీ కోవూరు నియోజకవర్గ కన్వీనర్ ఇండ్ల వెంకట రాఘవేంద్రరావు, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సోమ లక్ష్మయ్య, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ళ నరసింహులు, మండల కార్యదర్శులు గాదంశెట్టి సురేష్, కోనం శ్రీనివాసులు, ఓబిసి మోర్చ మండల అద్యక్షులు బూదరపు రవీంద్ర,సోమాపురం,కాసా బాస్కర్ ,మావిళ్ళ శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## విద్యావవస్థలో సమూల మార్పులు




**వింజమూరు,జూన్27ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి విద్యార్థుల్లో ని ప్రతిభను వెలికితీసేందుకు ప్రోత్సహిస్తుందని ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య ఆధ్వర్యంలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఎంఇఒ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్పోరేట్ స్కూల్స్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, విప్లవాత్మకమైన ప్రభుత్వ పథకాలకు శ్రీకారం చుట్టి పేద విద్యార్థుల అభ్యున్నతికి కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నా రన్నారు. ప్రవేటు పాఠశాలలకు మించి అత్యధిక మార్కులను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు సైతం ప్రతిభ కనపరుస్తున్నారన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పును ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంచేందుకు పాఠశాలల్లో మౌళిక వసతులు, అభివృద్ధి , సంక్షేమ ప్రణాళికలు తీసుకువచ్చిందన్నారు. నాడు-నేడు పథకంలో అదనపు తరగతి గదులను నిర్మించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దిందన్నారు. విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పేరుతో యూనిఫాం, షూ, బ్యాగ్, నోట్‌పుస్తకాలు, పుస్తకాలను  ఉచితంగా అందిస్తుందన్నారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుందన్నారు. ఉదయం రాగిజావ, 5రోజులు కోడిగుడ్డు, వివిధరకాల ఆహారం అందిస్తున్నారన్నారు. అమ్మఒడి పథకాన్ని అమలు చేసి చదువుకునే పిల్లలను పనులకు పంపకుండా బడులకు పంపాలనే ఉద్దేశంతో అమ్మఒడిని అందిస్తుందన్నారు. ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్‌మీడియం బోధిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సిబిఎస్ సిలబస్‌తో విద్యను అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. విద్యకు పెద్దపీట వేసి విద్యార్థి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు .తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లలు పాఠశాలకు వెళ్ళేలా ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, రమణమ్మ, మీరావలి , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొమ్మలపూడి సర్పంచ్ ఆదర్శం కావాలి



**మనుబోలు,జూన్27,ప్రభాతవార్త:** తన జన్మదినాన్ని రక్తదాన శిభిరంగ మార్చిన కొమ్మలపూడి సర్పంచ్‌ని ఆదర్శంగ తీసు కోవాలని మనుబోలు వై.సి. పినాయ కులు ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖ రరెడ్డి పిలుపునిచ్చారు .మండ లంలోని కొమ్మలపూడి గ్రామంలో మంగళవారం ఉదయం ఆగ్రామ సర్పంచ్ బందెల వేణుగోపాల్ జన్మదినం పురష్కరి ంచుకొని రెడ్‌క్రాస్ సొసైటి ఆద్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటుచేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగ విచ్చేసిన చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతు జన్మదినం అంటే పార్టీలు,పబ్బులు,కాస్టలీ డ్రస్‌లు వేసుకోవడం కాదని ఇందుకు వేణు పలువురికి ఆదర్శంగ నిలుస్తారని చెప్పారు.వై.సి.పికి చెందిన వేణు చురుకైన లీడరని ఆయనద్వారా కొమ్మలపూడి అభివృద్ది నడుస్తుందని కితాబిచ్చారు.ఈసందర్బంగ రెడ్‌క్రాస్ సొసైటి సభ్యుడు రక్తదానంచేసిన సర్పంచ్‌ని శాలువకప్పి సత్కరించి సర్టిఫికేటు అందజేశారు.అనంతరం పార్టీ నాయకుడు సచివాలయం సిబ్బంది,టీచర్లు,విద్యార్దులు కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విజయ డానియల్,సచివాలయ కార్యదర్శి పవన్‌కుమార్,ఇంజనీరింగ్ అసిస్టెంటు జాన్ అభిషేక్,వై.సి.పి నాయకులు గుండాల రమేష్,గుండాల వేణు,కూరపాటి కరిముల్ల,పట్టా మస్తాన్,వీరరాఘవయ్య,ఎ.ఎమ్.సి డైరెక్టర్ చందులూరు శ్రీనివాసులు, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ గుంజి రమేష్,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష అవగాహన సదస్సు

**ఉలవపాడు,జూన్27,ప్రభాతవార్త:** జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి,ఎంఎల్ఓ శ్రీనివాసరెడ్డి,చాకిచర్ల గ్రామపార్టీ నాయకులు మధురెడ్డి,సచివాలయ కన్వీనర్లు ఆవుల రామూర్తి,హరిబాబు,సోమయ్య,తోట రమేష్,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,గృహసారథులు,గ్రామస్తులు పాల్గొన్నా రు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతర కృషి

**కలువాయి జూన్ 27 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని ఎంఇఒ బాలకృష్ణారెడ్డి తెలిపారు.మంగళవారం మండలంలోని బద్వేల్ న్యూకాలనీ,మండల ప్రజాపరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు వల్లూరు కృష్ణారెడ్డి ఆద్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో పాల్గోన్న ఎంఇఒ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి ,మనబడి,నాడు-నేడు జగనన్న గోరుముద్ద తదితర కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి 2 వేల 5 వందల రూపాయాలు చొప్పున జగనన్న విద్యాకానుక కిట్లను అందించి ప్రత్యేక చొరవ చూపుతుందని అన్నారు.తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందించే సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి వెంకటలక్ష్మీ,పాఠశాల పేరెంట్ ్స కమీటి చైర్మన్ గోగుల మహాలక్ష్మీ,సిఆర్‌పి నాగేశ్వరరావు ,ఉపాధ్యాయులు, వెంకటరెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# పధకాలు అమలు చేయాలి- ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి



**వలేటివారిపాలెం జూన్ 26, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పధకాలును చిత్తశుద్ధితో అమలుచేసి ప్రజల్లో ముఖ్యమంత్రి జగనన్నకు మంచి పేరు తేవాలని మండల పి.మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతిలు అధికారులుకు సూచించారు. మంగళవారం స్దానిక మండల ప్రజాపరిషత్ సర్వసభ్యస మావేశమును నిర్వహించారు.ఎంపీడీవో రఫీక్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎంపీపీ పి.మౌనిక అధ్యక్షతన వహించారు.ఈ సమావేశానకి జెడ్పీటీసీ ఇంటూరి భారతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.సమావేశం ముగింపు సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమము నిమిత్తం ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెడుతున్న రకరకాల పధకాలను క్షేత్రస్దాయిలో ప్రజలకు సకాలంలో అందించాలని అధికారులకు సూచించారు.తద్వారా ప్రభుత్వానికి,ముఖ్యమంత్రికి ప్రజల్లో మంచి పేరు తేవాలని వారు పేర్కొన్నారు.

తొలుత వ్యవసాయఅధికారి హేమంత్ భరత్ కుమార్, ఎంఈవో ఏ మల్లికార్జున,పీఆర్ ఏఈ గోపిచంద్‌రెడ్డి, సీడీపీవో సునీత,విద్యుత్ ఏఈ మధుబాబు,వైద్యాధికారి డా॥ శివ,ఏపీవో అబ్దుల్లా, పోకూరు పశువైద్యాధికారిణి తదితరులు ఆయా శాఖల పనితీరును వివరించారు.ఎంపీటీసీ రవీంద్ర,సర్పంచ్‌లు డేగా బుజ్జి,రాజారమేష్, శ్రీలత సతీష్, తదితరులు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకవచ్చారు.ఎంపీడీవో రఫీక్ అహ్మద్ మాట్లాడుతూ జూలై 1 నుంచి 25వరకు జగనన్న సురక్ష పధకం అమలు చేయనున్నట్లు తెలిపారు.ఎ ంపీడీవో, మరియు తహసిల్దార్ టీం లీడర్లుగా మండల స్దాయి అధికారులంతా రెండు బృందాలుగా ఏర్పడి నిర్ణీత తేదీలలో ఆయా సచివాలయాలను సందర్శిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 11 రకాల ధృవపత్రాలతోపాటు పలు సమస్యలను ఈ కార్యక్రమంలో సత్వరమే పరిష్కరించనున్నట్లు తెలిపారు.ఇందుకోసం ఆయా గ్రామ వాలంటీర్లను సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన ఎరువులు,విత్తనాలు మాత్రమే విక్రయించాలి

**రాపూరు,జూన్27ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన ఎరువులు,విత్తనాలు మాత్రమే విక్రయించాలని రాపూరు మండలంలోని ఎరువులు,విత్తనాల దుకాణ దారులకు సూచించారు. మంగళవారం ఆత్మకూరు సహాయక వ్యవసాయ సంచాలకులుడోరసానమ్మ రాపూరులోని ఎరువులు,విత్తనాల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. దుకాణదారులుతప్పని సరిగా ప్రభుత్వం నుండి లైసెన్స్ పోందిన వారి నుండి మాత్రమే ఎరువులు, పురుగుమందు లు,విత్తనాలునాణ్యమైనవి కోనుగోలు చేసి రైతులకు విక్రయించాలన్నారు. అలాగే రైతు చేసే ప్రతి కోనుగోలకు తప్పని సరిగాబిల్లులు ఇవ్వాలని, ఎరువులు,పురుగుమందులు,విత్తనాల ధరలను బోర్డుపై తెలపాలన్నారు. ప్రభుత్వ నిభందనలుపాటించని పక్షంలో లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈమె వెంట రాపూరు వ్యవసాయాధికారి సోమసుందర్ తదితరులున్నారు.



# కండలేరులో తమిళనాడు ఇరిగేషన్ ఇంజనీరింగ్ బృందం

**కండలేరుడ్యాం(రాపూరు),జూన్27ప్రభాతవార్త:** మండలంలోని కండలేరు జళాశయాన్ని మంగళవారం తమిళనాడు ఇరిగేషన్ ఇంజనీరింగ్ ఉన్నతాధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్బంగా వారు కండలేరు పోడవైన మట్టికట్టను, హెడ్ రెగ్యులేటర్‌ను, హైలెవల్ కెనాల్,లో లెవల్ కెనాల్‌ను, పికప్ ఏరును పరిశీలించి సత్యసాయి గంగ కాలువను పరిశీలించారు. ఈ సందర్బంగా జళాశయం నీటిమట్టం,ప్రస్తుతం వున్న నీటి నిల్వాలను గూర్చి తెలుసుకున్నారు. ఈ బృందంలో తమిళనాడు ఇరిగేషన్ సిఇ జైకర్ జెసుదాసు,ఎస్ఇ పార్థసారధి,ఇఇలు,కలిసెల్వాన్,ఎఇఇ అజిత్ కుమార్, తెలుగుగంగ ఎస్ఇ హరినారాయణ్ రెడ్డి,ఇఇ విజయకుమార్ రెడ్డి, డిఇ కె. సుబ్బారావు తదితరులున్నారు.



# రాష్టంలో సుపరిపాలన అందిస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించండి



**గోనుపల్లి(రాపూరు),జూన్27ప్రభాతవార్త:** రాష్టంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదరుమల్లి రాంకుమార్ రెడ్డి కోరారు. రాపూరు మండలంలోని గోనుపల్లి సచివాలయం పరిధిలో రెండవ రోజు మంగళవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని యంఎల్‌సీ మేరిగ మురళీధర్‌తో కలసి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన గోనుపల్లి, రామకూరు గ్రామాలలో ప్రతి గడపకు వెల్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వారి కుటుంబానికి అందించిన సంక్షేమ పధకాలను వారికి కరపత్రం అందించివివరించారు. సచివాలయం పరిధిలోని ప్రతి గడపను నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి సందర్శించి వచ్చే ఎన్నికలలో తిరిగి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈయన వెంట గ్రామ సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, వైసిపి నాయకులు పాపకన్ను దయాకర్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహా రెడ్డి, నెల్లూరు శివకుమార్ రెడ్డి,మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి పలువురు యంపీటీసీలు,పలువురు సర్పంచ్‌లు పెద్ద ఎత్తున వైసిపి నాయకులు,కార్యకర్తలు,మండలంలోనివివిధ శాఖల అధికారలు పాల్గోన్నారు.

## జగనన్న సురక్షపై పి.డి సమీక్ష

**మనుబోలు,జూన్27,ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగ జగనన్న సురక్ష పదకంలో భాగంగ 11రకాల సర్టిఫికేట్ల పంపిణీ జగనన్న సురక్ష కార్యక్రమం అమలుపై మంగళవారం ఉదయం డి.ఆర్.డి.ఎ పి.డి కె.వి సాంబశివారెడ్డి సమీక్షించారు.ఈసందర్బంగ ఎం.పి.డి.ఒ గండవరం వెంకటేశ్వర్లు,డిప్యూటి తహసిల్‌దార్ బాలకొటమ్మ,ఇ.ఒ.పి.ఆర్.డి ప్రసాద్‌లతో అవగాహన కల్పించారు.బర్త్,డెత్, కాస్ట్,నేటివ్ ,రెసిడెన్స్,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్,ఆదార్‌కార్డు మార్పులుచేర్పులు వంటి సర్టిఫికేట్లను సచివాలయాల్లో తొందరగ అందజేసే కార్యక్రమంపై పి.డి సలహాలు,సూచనలు ఇచ్చారు.సూపర్‌నెంట్ రవికుమార్‌రెడ్డి,మనుబోలు ఇ.ఒ ఆత్మకూరు వెంకట రమణయ్య,సచివాలయ కార్యదర్శి అంకబాబు,ఎ.ఒ ఎస్.కె జకీర్,ఎ.ఎ.ఒ కళారాణి,డిజిటల్ అసిస్టెంట్ ఎస్.కె రజియాబేగం,సచివాలయ సిబ్బంది ఆయేషా,సునీల్,వి.ఆర్.ఒలు భక్తవత్సలరెడ్డి, నాగార్జునరెడ్డి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష ప్రజల పాలిట పెన్నిధి

**వలేటివారిపాలెం జూన్ 27, ప్రభాతవార్త:** సంక్షేమ విప్లవానికి ఆద్యుడే ముఖ్యమంత్రి జగనన్న అని మండల వైసీపీ అధికార ప్రతినిధులు పరి టాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు అన్నారు.స్వతంత్రభారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ మునుపెన్నడూ లేని వి ధంగా సంక్షేమపధకాలను పారదర్శకంగా ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. ఇందులోబాగంగానే జూలై 1 నుంచి 25వరకు అమలు కానున్న జగనన్న సురక్షపధకం వలన ప్రజలకు ప్రత్యక్షంగా ఎంతో మేలు చేకూరుతుందన్నారు.మంగళవారం వారు ప్రభాత వార్తతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్బంగా సంబందిత అధికారులే ఆయా సచివాల యాలకు హాజరై 11 రకాల సేవలను అందించనున్నట్లు పేర్కొనా న్నరు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం స్దానిక ఎమ్మెల్యే మహధర్ రెడ్డి ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో కుల, ఆదాయం ,జనన, మరణ,భూముల మ్యుటేషన్, వివాహధృవీకరణ,ఫ్యామిలీ పర్సన్స్ ధృవీకరణ, రైస్‌కార్డులో మెంబర్సు మార్పుచేర్పులుతోపాటు పలు రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా, సత్వరమే పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు



**ఆత్మకూరు, జూన్27ప్రభాతవార్త:**ముస్లిం సోదరుల పవిత్ర పండుగ బక్రీద్ పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, మైనార్టీ నాయకుడు షేక్ రహీంలు పేర్కొన్నారు. గురువారం జరగనున్న బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించుకునే ఈద్గా మైదానాన్ని వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ ఖుదావన్, సుల్తాన్‌షాహిద్ మసీదు మౌజన్లతో కలసి పరిశీలించారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు షామియానాలు, మంచినీటి వసతి, వజూ చేసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. స్పందించిన వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వక్ఫ్‌బోర్డు సిబ్బంది, వైసిపి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

## గురుపౌర్ణమి గోడపత్రిక ఆవిష్కరణ



**బిట్రగుంట, జూన్27, ప్రభాతవార్త:**బోగోలు మండలం పాతబిట్రగుంటలోని శ్రీషిరిడి శేషసాయిమందిరంలో జులై3వతేది గురుపౌర్ణమిని పురష్కరించుకొని మంగళవారం శేషసాయిమందిర ప్రాంగణంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.బ్రహ్మానందం ఆద్వర్యంలో గోడపత్రికని ఆవిష్కరించారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు ప్రతి ఏడాదిమాదిరిగానే గురుపౌర్ణమిని పురష్కరించుకొని శ్రీసాయినాదునికి ప్రత్యేకపూజలు, అబిషేకాలు, బజనసంక్షీర్తనలు, అన్నదానకార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎద్దులతో బండలాగుడు పోటీలుకూడా నిర్వహించి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తారని తెలిపారు. ఈపోటీలలో పాల్గొనే వారుఆలయ కమిటీని సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మందిర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కాకర్ల సేవలు మరువరానివి



**జలదంకి, జూన్27, ప్రభాతవార్త:**జలదంకి మండలంలోని గ్రామాల్లో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువరానివని పలువురు కొనియాడారు. ఉదయగిరి యోజక వర్గ ప్రజలకోసం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సంజీవనీ ఆరోగ్యరథ ఏర్పాటుచేసి ఉచిత వైద్యసేలతో పాటు మందులు పంపిణీస్తున్నారు. ఆరథం రోగులకు వ్యాదినిర్దారణ పరీక్షలు మంగళవారం గట్టుపల్లి చింతలపాళెంలో నిర్వహించారు. స్తానిక రామాలయం ఆవరణలో చేపట్టిన కార్యక్రమానికి రోగులనుంచి మంచి స్పందన కనిపించింది. 165మందికి పలు వ్యాదులకు, 124మందికి కంటిపరీక్షలు చేశారు. పలు జాగ్రత్తలు, సూచనలతోపాటు ఉచిత మందులను అందజేశారు. ఈకార్యక్రమాన్ని పంచాయతి టి.డి.పినేతలు కొల్లా రాధాకృష్ణ, గొట్టిపాటి. మనోజ్, అంబటి ప్రసాద్‌నాయుడు, దాసరిఅగ్రహారనేత చెంచునాయుడు, ట్రస్ట్ మండల భాద్యులు గంటా అశోక్, వేలమూరి మహేశ్వరరెడ్డి, మదురెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

## టిడిపి మేనిపెస్టో ప్రతుల పంపిణీ



**జలదంకి, జూన్27, ప్రభాతవార్త:** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక, జలదంకిలలో మంగళవారం తెలుగుదేశంపార్టీ మేనిఫోస్ట్ ప్రతులను పంపిణీచేశారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ఆయా గ్రామాల టి.డి.పి నేతలు సంయుక్తంగ ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీచేశారు. తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నివర్గాలవారి బాగు, రాష్ట్ర భవితను దృష్టిలో వుంచుకొని ఆచరణ యోగ్యమైన హామీలను ఇవ్వడం జరిగిందని అపార అనుభవజ్ఞుడైన బాబు వాటి అమలులోఖచ్చితత్వ పాటిస్తాడని కావున ఈసారి ఆయనకు మనమందరం అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమాన్ని వేలమూరి మహేశ్వరరెడ్డి, మధురెడ్డి, గంటా అశోక్‌లు పర్యవేక్షించారు. ఇకటి రెండు రోజులలో అన్ని గ్రామాలలో పూర్తిచేయడం జరుగుతుందని వారు వివరించారు.

## కొడవలూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం



కొడవలూరు జూన్ 27 ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం మని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలియజేశారు. కొడవలూరు మండలం, కొడవలూరు గ్రామ సచివాలయ పరిదిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల అధికారులు, గ్రామ కార్యదర్శి మరియు సచివాలయం సిబ్బంది జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వాళ్లకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని మరి అడిగి తెలుసుకోవటం జరిగింది. సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు వాటి కారాణాలు తెలుసుకొని వీలైనంత వరకు పరిష్కార మార్గాలు చేశారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మరియు జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు అధికారులు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకునే భాగంలో "జగనన్న సురక్ష కార్యక్రమం" ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీలకు అతీతంగా పేద, బడుగు బలహీన ప్రజలకు సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం అందిస్తుందని పెర్కొన్నారు.. సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు, వాటి కారాణాలను పరిశీలించాలని అధికారులను కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం మని తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రమణ్యం, డిటి మల్లికార్జున్, గ్రామ కార్యదర్శి రాధకృష్ణ, వైసీపీ మండల కన్వీనరు గంధం వెంకటశేషయ్య, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పధకాలను వివరించిన హెచ్ఎం



**సంగం జూన్ 27 ప్రభాతవార్త** సంగం మండలంలోని దువ్వూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్ . వెంకటేశ్వరరావు గత 5 సంవత్సరాల నుండి ప్రభుత్వం విద్యారంగంలో చేసున్న అభివృద్ధిని గురించి వివరించారు. ప్రతి బిడ్డను చదవించాలని అందుకు ప్రభుత ్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని వారు తెలి పారు. పేరెంట్స్ కమీటి చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు సుధీర్‌బాబు, రిసోర్ ్స గ్రూప్ సభ్యులు. విద్యార్దులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో జూలై 1 నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి ప్రస్తుతం చేపడుతున్న సర్వే పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలో మంగళవారం జరుగుతున్న కార్యక్రమాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ , వెలుగు ఏపీఎం వెంకటస్వామితో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. వలంటీర్లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వారి వారి పరిధి. లో ఉన్న 50 కుటుంబాలకు సంబంధించి అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు వారికి అందేలా తగు చొరవ తీసు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సాయినాథునికి అభిషేక పూజలు



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో మంగళవారం గురుపూర్ణిమ ఉతనసవాల సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, శ్రీ సాయి సహస్రనామార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బి. శ్రీనివాసులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.
విద్యుద్దీపాల వెలుగులో సాయి మందిరం 21వ గురుపూర్ణిమ సప్తాహ మహోతనసవాల్లో భాగంగా జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైభవంగా పల్లకిసేవ



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆషాడమాస మంగళవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి రుత్వికులు జయప్రకాష్ స్వామి, సుబ్బయ్యస్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా అభిషేక పూజలను నిర్వ హించారు. అనంతరం స్వామివారికి రుత్వికులు నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## అనిల్ నోటి దూలతో టీడీపీకే లాభం



**నెల్లూరు జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ నోటి దూల వల్ల టీడీపీకి లాభమేనని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రేవతి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రేవతి మాట్లాడుతూ అనిల్ నువ్వు తొడకొట్టడం కాదు, నేను తొడకొట్టి చెపుతున్న రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ జిల్లాలో 10కి 10సీట్లు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. నువ్వు మగాడివి అయితే టీడీపీ గెలుపుని ఆపగల దమ్ము నీకుందాని ఆమె సవాల్ విసిరారు. డబ్బు పంచకుండా, అక్రమాలకు పాల్పడకుండా 10 నియోజకవర్గాల్లో వైసీపీ గెలిస్తే నర్తకి సెంటర్లో నేను ఉరేసుకోవడానికి కూడా సిద్ధమేనని ఆమె ఛాలెంజ్ చేశారు. లోకేష్ పాదయాత్రలోనే నీలాంటి చిల్లర ఎమ్మెల్యేలు కొట్టుకుపోవడం ఖాయమని రేవతి అన్నారు. నోరేసుకుని విమర్శలు చేసినంత మాత్రాన పాదయాత్రను, జన సందోహాన్ని ఆపలేవన్నారు. ఇతర కులస్తులను ఎస్సీ, ఎస్టీలు అని చెప్పి ఓటర్ లిస్టులో చేర్చి 49, 50 డివిజన్లలో గెలిచిన నువ్వు ఒక మగాడివేనని ఆమె మండిపడ్డారు. నగర ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కప్పిర శ్రీనివాసులను ఎదుర్కోలేక అడ్డదారులు తొక్కుతున్న నువ్వు ఒక మగాడిగా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నీబాబాయి, ఆనం వివేకానందరెడ్డి, భానుశ్రీల దగ్గర చేతులు కట్టుకుని నిలబడి రాజకీయంగా ఎదిగింది నువ్వు కాదాని ఆమె ప్రశ్నించారు. మా నాయకుల మీద నీ చెంచాలతో విమర్శలు చేయిస్తే మేము తిరిగి చేస్తే దాడులు చేసే నువ్వు ఒక మనిషివేనాని అన్నారు. ఎమ్మెల్యే సీటు రాలేదని తెలిసే లోకేష్‌ని తిడితే టికెట్ వస్తుందాన్నారు. నీ చిల్లర చరిత్ర నీబాబాయి రూప్‌కుమార్‌కి బాగా తెలుసు కాబట్టే దూరంగా వెళ్లాడన్నారు. లోకేష్ పాదయాత్ర చూసి అనిల్ ప్యాంటు తడుపుకుని, వీధి కుక్కలా మొరుగుతున్నాడని మండిపడ్డారు. డబ్బులు లేవు అంటూ రూ. 3వేల కోట్లు ఎలా సంపాదించావని రేవతి ప్రశ్నించింది. నీకు సిగ్గు ఉంటే మగాడివి అయితే బూతులు మాట్లాడకుండా నగరంలో నువ్వు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ప్రమీల, పి లత, విజయ, మల్లిక, శ్రీలక్ష్మి, గోవిందమ్మ, శివలక్ష్మి, సతమ్మ, ప్రమీలలు పాల్గొన్నారు.

## తహసిల్దారుని సన్మానించిన వైసిపి నాయకులు



**ఉదయగిరి జూన్ 27 ప్రభా తవార్త** ఉదయగిరి మండలంలోని తహ సిల్దారు కార్యాలయంలో నూత నంగా బాద్యతలు స్వీకరించిన తహ సిల్దారు జగదీష్‌ని గండిపాళెం మా జీ ఎంపిటిసి పాముల రమణ య్య, సర్పంచ్ , వైసిపి కార్యకర్తలు ఆయనను ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భం గా గండిపాళెం గ్రామ సమస్యలపై వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్బంగా పాముల రమణయ్య మాట్లాడుతు గండిపాళెం గ్రామంలోని సర్వేనెంబర్ 173/3లో 47 మందికి జగనన్న కాలనీలు మంజూరు చేశారని కాని గ్రామంలో ఇంకా అర్హులైన పేదవారు చాలా మంది ఉన్నారని అందుకు తగిన స్థలం కేటాయించి వారికి కూడా జగనన్న కాలనీలు ఏర్పాటు చేయాలని తహసిల్దారుని కోరినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బాలగురువారెడ్డి, శకునాలపల్లి సర్పంచ్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌డబ్ల్యూ మనోజ్‌కు ఘన సన్మానం



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త:** కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో ఏఎస్‌డబ్ల్యూగా పనిచేస్తూ తిరుపతి జిల్లాకు బదిలీ అయిన మనోజ్‌కుమార్‌ను మంగళవారం కార్యాలయంలో శాలువా, పూలమాలతో కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని వసతి గృహ సంక్షేమాధికారులు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మనోజ్‌కుమార్ కోవూరు పరిధిలో ఎటువంటి సమస్యలు లేకుండా సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేశారన్నారు. కోవూరు పరిధిలో విజిలెన్స్ దాడులు జరిగినా వారు ఈ వసతి గృహాలను గుడ్ అని రాయడం మనోజ్‌కుమార్ దక్షతకు నిదర్శనమన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదని, అయితే చేసిన చోట మంచి పేరు తెచ్చుకుంటేనే అటువంటి వారికి ఎక్కడికి వెళ్లినా మంచి పేరు వస్తుందన్నారు. కోవూరు ఇన్‌చార్జి ఏఎస్‌డబ్ల్యూ హజరత్తయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు కోవూరులో చేసిన మనోజ్ మంచి పేరు తెచ్చుకున్నాడని, ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బదిలీల్లో భాగంగా తిరుపతి జిల్లాకు బదిలీ అయ్యారని, అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత మనోజ్‌కుమార్ మాట్లాడుతూ కోవూరు సంక్షేమ వసతి గృహాలు ఎప్పుడూ ముందంజలో ఉండాలన్నదే తన తపన అని, ఇందుకు కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని అన్ని వసతి గృహ సంక్షేమాధికారులు పూర్తిగా సహకరించారని అందువల్లనే ఐదేళ్లపాటు ఎటువంటి సమస్యలు లేకుండా ముందుకు సాగడం జరిగిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షుడు రాంబాబు, సంక్షేమాధికారులు వెంకట్రావు, వెంకటయ్య, నాగరాజు, సుప్రజ, పద్మ, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కోవూరు ఇన్‌చార్జి ఏఎస్‌డబ్ల్యూగా బాధ్యతలు స్వీకరించిన హజరత్తయ్యను కూడా శాలువా, బొకేతో ఘనంగా సత్కరించారు.

## మలేరియా నివారణపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పీఆర్ కాలనీ, నందలగుంట ప్రాంతాల్లో మంగళవారం మలేరియా నివారణ ఉత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులచే ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోవూరు సబ్ యూనిట్ అధికారి పి. నాగరాజు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తే అంటురోగాలు ప్రబలే అవకాశం ఉండదన్నారు. ఈ సీజన్‌లో దోమల వ్యాప్తి చెందకుండా పలు నివారణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైపర్‌వైజర్ షేక్ ఇలియాజ్, హెల్త్ అసిస్టెంట్ టి. శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

## పీఠర్‌సన్ కాలువ ఆక్రమణ



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త :** కోవూరులోని బజార్ సెంటర్‌లో ఉన్న పీఠర్‌సన్ కాలువ ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఆక్రమణకు గురైంది. తాజాగా మటన్ మార్కెట్ సమీపంలో కాలువనే పూడ్చివేసి షాపు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే లెంటిల్ మట్టానికి నిర్మాణంకు చేరుకోవడంతో ఈ విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు నిర్మాణాన్ని మాత్రం జరగకుండా ఆపారే తప్ప పూర్తిగా తొలగించిన దాఖలాలు లేవు. రానున్నది వర్షాకాలం.. ఈ పరిస్థితుల్లో ఈ కాలువ ఆక్రమణ తొలగించకపోతే వర్షపు నీరంతా సమీపంలోని ఇళ్లలోకి వచ్చే పరిస్థితి ఉంది. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈని ప్రభాతవార్త వివరణ కోరగా.. అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని తొలగించాలని సంబంధిత వ్యక్తికి ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.

## గిరిజనుల నిమ్మచెట్టు ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి



**రాపూరు, జూన్ 27 ప్రభాతవార్త:** రాపూరు మండలంలోని వెలుగోను గ్రామంలో వున్న భూకబ్జా దారులతో తహశీల్దార్ కుమ్మక్కైనట్లు రాష్ట యానాదిసంక్షేమం సంఘం అధ్యక్షుడు కెసి పెంచలయ్య, వెలుగోను గ్రామ గిరిజనులు ఆరోపించారు. మంగళవారం ఈ మేరకు వారు రాపూరు పోలీస్ స్టేషన్‌లో తమ నిమ్మ పంటను గ్రామానికి చెందిన 8 ఆగ్రవర్ణాలకు చెందిన వారు తమసాగులో వున్న నిమ్మచెట్లను పెరికి వేసి ప్రశ్నించిన తమను కులం పేరుతో దూషించారని వారిపై చర్యలుతీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వున్న 150 ఎకరాల భూమిని అగ్ర కులా నికి చెందిన 10మంది అక్రమించుకుంటే పట్టించుకోని తహశీల్దార్ గిరిజనులు భూములు సాగు చేసుకుంటే క్రిమినల్‌కేసులు పెట్టడం ఎమిటని ప్రశ్నించారు. గ్రామంలోని సర్వే నెం. 313 నుంది 319 వరకు వున్న 38 ఎకరాల భూమిని41 మంది గిరిజనులు సాగుచేసుకుంటుంటే అందుకు అభ్యంతరం లేదని ఈ నెల 3వ తేది లేటర్ ఇచ్చిన తహశీల్దార్‌తరువాత అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలోగ్గి గిరిజనులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఎమిటని ప్రశ్నించారు. మంగళవారం యానాదుల సాగులో వున్న నిమ్మచెట్లను గ్రామానికి చెందిన 8 మంది పికివేసి ఇదేమిటని ప్రశ్నిస్తే తమనుకులం పేరుతో దూషించారని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పుడు కేసులు పెట్టినతహశీల్దార్‌పై విచారణ నిర్వహించి తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నట్లు వారు తెలిపారు. బాధిత మహిళ మల్లిక ప్రభావతి తదితరు ఈ ఫిర్యాదు చేశారు.

## బీజేపీ ఓబీజీ మోర్చా విశ్వకర్మ యోజన సెల్ కన్వీనర్‌గా ఆర్కేట్‌కుమార్



**నెల్లూరు జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ మో ర్చా విశ్వకర్మ యోజన సెల్ కన్వీనర్‌గా ఆర్కేట్‌కుమార్, కోకన్వీనర్ ఉదయగిరి నిరంజన్, జిల్లా సభ్యుడు పాలూరు చంద్రలను నియమిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి .భరత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని రామ్మూర్తినగరలో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భరత్‌కుమార్ వారికి ఆపార్టీ కండువాలను కప్పి, సన్మానించారు. అనంతరం వారికి నియామకపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నబజారు మండల అధ్యక్షుడు మారం కృష్ణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మునిసురేష్, కోకన్వీనర్ లోకేష్, మదన్, సాయి, శశి, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ మందిరంలో విశేషపూజలు



**కలువాయి జూన్ 27 ప్రభాతవార్త** మండలంలోని తోపుగుంట గ్రామంలో నూతనంగా వైభవంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి మందిరం నందు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకృష్ణ మూలవిరాట్‌కి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం, అనంతరం అష్టోత్తర సహస్రనామార్చన పూజా కార్యక్రమాలను పండితులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామంలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా తిరుమళ్శా గంగయ్య, రాజమ్మ, తిరుమాళ్ళ కొండయ్య, బాగ్యలక్ష్మి, పాపయ్య విజయలక్ష్మి దంపతులు వ్యవహారించారు.

## పేద ప్రజల్ని ఆదుకునేందుకే "జగనన్న సురక్ష"



**కావలి జూన్ 27 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు అందని అర్హులను గుర్తించి వారిని ఆదుకునేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డు బుడమగుంట, 1వ వార్డు మద్దూరుపాడు ప్రాంతాలలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మున్సిపల్ కమీషనర్ కిరణ్‌తో ఇంటింటికి వెళ్లారు. సంక్షేమ పథకాల ఫలాలు అందాయో లేదో అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులెవరికైనా ఈ పథకాలు వర్తించకపోతే వారిని ఆదుకునేందుకే ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ రాష్ట్రంలో పేదోళ్లందరిని సంక్షేమ పథకాల ద్వారా ఆదుకోవాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. కావలి పట్టణంలో కావలి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నామన్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నామన్నారు. ఎవరైనా అర్హులకు అందకపోతే ఈ కార్యక్రమం ద్వారా వారికి లబ్దిచేకూరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. ఆయనను దుశ్శాలువాలతో సత్కరించారు. ఆయన నుదుటికి కుంకుమ పెట్టి హారతులిచ్చారు. ఆయన వెంట వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పొనుగోటి అనూరాధ, వేణు, స్కైలాబ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడును సత్కరించిన కావలి కావ్యక్రిష్ణారెడ్డి



**కావలి జూన్ 27 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కావలి పారిశ్రామికవేత్త, దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డివి క్రిష్ణారెడ్డి కలిసి సత్కరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని చంద్రబాబునాయుడు నివాసానికి క్రిష్ణారెడ్డి వెళ్లారు. చంద్రబాబును దుశ్శాలువాతో సత్కరించి పూలబొకేను అందచేశారు. అనంతరం చంద్రబాబు క్రిష్ణారెడ్డితో ముచ్చటించారు. కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో తెలుగుదేశంపార్టీ విజయావకాశాలపై క్రిష్ణారెడ్డితో చర్చించారు. ఇటీవల క్వారీల వ్యాపారానికి సంబంధించి వైసిపి ప్రభుత్వం కక్షకట్టి 142 కోట్లరూపాయలు ఫెనాల్టీ విధించిన విషయంపై కూడా చంద్రబాబు చర్చించారు. క్రిష్ణారెడ్డితో ఆప్యాయతగా మాట్లాడిన చంద్రబాబు భయపడాల్సిన అవసరం లేదని, రానున్నది మన ప్రభుత్వమేనని భరోసా ఇచ్చినట్లు కావలిలో ప్రచారం సాగుతుంది. బ్రదర్ క్రిష్ణారెడ్డి నీలాంటి యువ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటానని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతుంది. చంద్రబాబుని క్రిష్ణారెడ్డి కలిసి సత్కరించి చర్చించిన వార్త దావానలంలా వ్యాపించడంతో శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో తీవ్ర రాజకీయ చర్చనీయాంశమైంది. డివి క్రిష్ణారెడ్డికి టిడిపి టికెట్టు ఖరారైందన్న ప్రచారాన్ని ఆయన అనుయాయులు కొంతమంది టిడిపి నేతలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## హర్ దిల్‌మే వైయస్సార్ హమ్‌సబ్ జగన్‌కే సాత్



**కందుకూరు, జూన్27, ప్రభాతవార్త** కందుకూరులోని ఏకలవ్యనగర్‌లోని అజీమున్నీసా మసీదులో హార్‌దిల్ మే వైయస్సార్ హం సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వక్‌బోర్డ్ సభ్యులు సందాని బాషా మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం, మసీదుల్లో మౌళిక వసతుల కల్పనపై నివేదికను ఇచ్చామన్నారు. మౌజన్ల గౌరవ వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇంకా మరికొన్ని మసీదుల్లో ఇమామ్లుకు మౌజనులకు గౌరవ వేతనం ఇవ్వాలని ముస్లిం సోదరులు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు రఫీ, యువనాయకులు రహీం, బాబు, రియాజ్, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి



**కందుకూరు, జూన్27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఉపరవాణా కమిషనరు బి.చందర్ ఆదేశాల మేరకు మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఎస్‌కె.యండి రఫీ ఆధ్వర్యంలో పట్టణంలోని బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సుల ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలను నడుపుతున్నప్పుడు ట్రాఫిక్ నిబంధనలు 18సంవత్సరాలు నిండి డ్రైవింగ్ లైసెన్స్ పొంది వాహనములు నడపాలని పేర్కొన్నారు. వాహనమును అధిక వేగంతో నడపరాదని, వేగంగా నడిపి ప్రమాదాల భారిన పడి తల్లి దండ్రలను ఇబ్బందులు పడకుండా చూసుకోవాలన్నారు. వాహనాలకు సరైన నెంబర్‌ప్లేట్ అమర్చుకోవాలని, వాహనాలు నడుపేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటుబెల్ట్ తప్పకు ధరించాలని సూచించారు. కారు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు సేఫ్టీ ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయి ప్రాణహాని జరగకుండా ఉంటుందని ఆయన వివరించారు. సీటుబెల్ట్ ధరించనిచో ప్రాణహాని కలుగుతుందన్నారు. ఈ సదస్సులో కావాలి ప్రాంతీయ రవాణాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరు ట్రిఫిక్‌నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహింతగా వాహనాలు నడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మామిడిపూడిలో జగనన్న విద్యా కానుక పంపిణీ



**ముత్తుకూరు, జూన్27, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలపరిధిలోని మామిడిపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి సూచనల ప్రకారం జగనన్న విద్యాకానుక స్కూల్ బ్యాగ్, యూనిఫామ్, షూస్, బెల్టు, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసున్న రాగి జావా పంపిణీ చేయడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని గ్రామసర్పంచ్ మస్తానమ్మ అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మనాభరెడ్డి, సర్పంచ్ మస్తానమ్మ, తాళ్లపూడి సచివాలయ కన్వీ నర్ గౌస్‌బాషా, మామిడిపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, పసుపులేటి శ్రీకాంత్, పసుపులేటి ప్రసాద్, రహమద్‌బాషా, కోలాటం రామారావు, విద్యా కమిటీ చైర్మన్ నలుబోలు కృష్ణవేణి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా సర్వే పై సమీక్ష



**వింజమూరు , జూన్27ప్రభాతవార్త:** జగనన్న సురక్ష పథకంలో భాగంగా మంగళవారం వింజమూరు మండలంలోని చాకలికొండ సచివాలయ పరిధిలో జరుగుతున్న ఇంటింటా సర్వే ప్రక్రియను ఉదయగిరి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డ్వామా పిడి డి.వెంకట్రావ్ సందర్శించారు. స్థానిక సచివాలయంలో సిబ్బంది, వాలంటీర్లతో సర్వే నిర్వహణ పై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు . ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అర్హులకు అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఒ రాజేష్‌బాబు, ఇఒఆర్‌డి శ్రీనివాసరావ్, సచివాలయ కార్యదర్శి బంకా శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వాహనాలకు చలాన్ల మోత



**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ సుభాన్ భాష ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరమ్మ నేతృత్వంలో సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి మంగళవారం నాడు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఉన్నటువంటి చలాన్లను కట్టించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే మంగళవారం వాహనాలు తనిఖీ చేపట్టామని ఈ తనిఖీల్లో గతంలో చలాన్లు విధించినా కూడా ఇంకనూ వాటిని చెల్లించకుండా తిరుగుతున్న వాహనదారులకు చలాన్లు చెల్లించే విధంగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీల్లో సుమారు 10 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న వారిపై చలాన్లను విధించామని తెలిపారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ నెల్లూరు రూరల్ పోలీసు



**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త** నెలవారీ సమీక్షలో కేసుల దర్యాప్తులో విధులలో నిక్కచ్చిగా ప్రతిభ చూపిన రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసులురెడ్డిని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రశంసా పత్రంతో అభినందించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డిని రూరల్ పోలీసు ఇన్‌స్పెక్టర్, సిబ్బంది అందరూ కూడా అభినందించారు.

## క్రైస్తవుల అభివృద్ధి నిరోధకుడు జగన్



**నెల్లూరు జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** క్రైస్తవుల అభివృద్ధి నిరోధకుడు జగన్‌మోహన్‌రెడ్డని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు ఊరందూరు సురేంద్రబాబు విమర్శించాడు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరందూరు మాట్లాడుతూ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిట ఫైనాన్స్ చైర్మన్ జాన్‌వెస్లీ క్రిస్టియన్ల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమైందని అనడంలో ఏ మాత్రం నిజం లేదని సురేంద్ర అన్నారు. పాదయాత్రలో క్రిస్టియన్ అనేక సంక్షేమ పథకాలు పెట్టి వారికి అభ్యున్నతికి పాల్పడందని లోకేష్ అన్నాడని, అందుకు జాన్‌వెస్లీ టీడీపీలో ఎలాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టలేదని అనడమే కాకుండా లోకేష్ అబద్ధాలు చెపుతున్నాడని, ధైర్యం ఉంటే లోకేష్ బహిరంగ చర్చకు రావాలని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. క్రిస్టియన్ భవన్ నిర్మించింది ఎవరో కూడా తెలియని వ్యక్తి క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టడం ఇంత కన్నా దౌర్భాగ్యం మరోటి ఉంటుందన్నారు. టీడీపీ హయాంలో రూ.97కోట్ల 9111 మంది క్రిస్టియన్లకు ఆ కార్పొరేషన్ ద్వారా లబ్ది చేకూరిందన్నారు. పాస్టర్లకి గౌరవ వేతనం నాలుగేళ్లుగా అనేక పర్యాయాలు ఇస్తామని జీఓలు విడుదల చేసినా రాష్ట్రంలో ఉన్న కాపరులకు 80శాతం మందికి వేతనాలు అందలేదని సురేంద్ర ఆరోపించారు. వేతనాలు ఇచ్చేందుకు సిద్ధమైన ప్రభుత్వం నెలల వేతనాలని చెల్లించి ఈ ఈ ఏడాది ఏప్రిల్ నుండి వేతనాలు ఇవ్వలేదని, జగన్ ఎన్నికలలో భాగంగానే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో జెరూసలేం వేళ్లేందుకు చంద్రబాబు హయాంలోనే 20వేల నుండి 40వేలకు పెంచడం జరిగిందని, అప్పుడే దాదాపు 2వేల మంది జెరూసలేంను సందర్శించారని వెల్లడించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో ఈ నాలుగేళ్ళలో కనీసం 500మంది క్రైస్తవులు కూడా జెరూసలేం యాత్రకు పోయిన దాఖలాలు లేవని తెలియని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉండడం ఈ రాష్ట్రం చేసుకున్న దౌర్భాగ్యమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా లబ్దిపొందిన వారిని మాత్రమే కాకుండా వైసీపీ ప్రభుత్వంలో నవరత్నాల పథకాల్లో లబ్దిపొందిన ఎస్సీ సోదరులందరిని కలుపుకుని చెపుతున్నావని, టీడీపీ హయాంలో కార్పొరేషన్ ద్వారా లబ్దిపొందిన వారు బిసి-సి, ఓసి క్రిస్టియన్స్ 9111 మంది మిగిలిన పథకాల్లో టీడీపీ హయాంలో లబ్ది పొందినవారు నువ్వు చెప్పిన దాని కన్నా 5రెట్లు ఎక్కువ ఉన్నారని కూడా నీకు తెలియదాని ఏద్దేవా చేశాడు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత గతంలోనే క్రిస్టియన్ కార్పొరేషన్ లేకుండా యాత్రలకు, విదేశీ విద్యకు నగదును ఎలా అందించారని ఊరందూరు ప్రశ్నించారు. టీడీపీ హయాంలోనే క్రిస్టియన్ సోదరులకు నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించింది చంద్రబాబు అని అందుకు జాతీయ ఉపాధి హామీ పథక రాష్ట్ర డైరెక్టర్‌గా ఒక క్రిస్టియన్‌కి అవకాశం కల్పించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. 35 ఏళ్ళపాటు టీడీపీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఫిలప్‌తో రాజీనామా చేయించింది వైసీపీ ప్రభుత్వమేనని నీకు తెలియదాని సూటిగా ప్రశ్నించారు. టీడీపీ హయాంలో రూ.10కోట్లతో క్రిస్టియన్ భవన్ నిర్మించిందే చంద్రబాబనే విషయం కూడా తెలియని నిన్ను చైర్మన్‌ని చేయడం దుర్మార్గమని మండిపడ్డాడు. క్రిస్టియన్ల సంక్షేమ ధ్యేయంగా చంద్రబాబు పనిచేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో క్రిస్టియన్ల బరియల్ గ్రౌండ్లను కూడా నేతలు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కరుణ్‌కుమార్, డి.రాంబాబు, పి.రమేష్, జి.భరత్‌కుమార్, ఎం.ప్రశాంత్, నిర్మలమ్మ, ప్రభుకుమార్, బి.మధు, జాషువా, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో వైసీపీకి వణుకు



**నెల్లూరు జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** యువగళం పాదయాత్రలో నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధిపై సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకటగురుమూర్తి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు జిల్లా బీసీ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీసీ నేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ పాదయాత్ర ఈ జిల్లాలో మొదలైన నాటి నుండి వైసీపీ నేతలకు నిద్ర కరువైందన్నారు. ఎలాగైన పాదయాత్రకు ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నిస్తుంటే ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘీభావం తెలిపుతున్నారన్నారు. సమస్యలు చెప్పుకుంటూ వారికి లోకేష్ అందిస్తున్న భరోసా చూసి వైసీపీ నేతలు భయాందోళనలో ఉన్నారన్నారు. పాదయాత్రతో వైసీపీ నేతలు పిచ్చిపట్టినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో మాజీ మంత్రి అనిల్ జిప్పు విప్పు చూపించాడని, ఇప్పుడు పాదయాత్రపై ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఈసారి ప్యాంటు విప్పుకుని తిరుగుతాడేమోనన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సోషల్ మీడియా కన్వీనర్ గంజాం రాఘవేంద్ర, అన్నం దయాకర్‌గౌడ్, నెల్లూరు పార్లమెంటు కన్వీనర్ సుభాన్‌బాషా, గురుస్వామి, గంధం అంకయ్య, వి.భాస్కర్, సాధికార సమితి కన్వీనర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన "భవిష్యత్తు గ్యారెంటీ" చైతన్య రథయాత్ర





**కావలి జూన్27 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో మంగళవారం ప్రారంభించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" చైతన్య రథయాత్ర ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. టిడిపి నాయకులు, కార్యకర్తలు నినాదాల హోరులో హారతులు, పూలవర్షం మధ్య మాలేపాటి భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర సాగింది. ఈ యాత్రలో టిడిపి మహిళ నేతలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని హారతులు పట్టారు. గుమ్మడికాయలతో దిష్టితీశారు. పార్టీ కార్యాలయం నుంచి టిడిపి నేతలతో, కార్యకర్తలతో ఊరేగింపుగా ఈ రథయాత్ర సాగింది. తుమ్మలపెంట రోడ్డువద్ద ఉన్న అమృత పథకం బిల్డింగ్ నిర్మాణాన్ని నిలుపుదల చేసిన వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై టిడిపి అతిరథమహారథులతో సెల్ఫీతో ఛాలెంజ్ విసిరారు. అక్కడి నుండి కావలి పట్టణ ట్రంకురోడ్డులోని స్వర్గీయ ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహానికి గజమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. కావలి పట్టణ పెద్దపవనిరోడ్డులోని రైల్వేట్రాక్‌పైన బ్రిడ్జి నిర్మాణాన్ని నిలుపుదల చేసిన వైనాన్ని సెల్ఫీ తీసుకుని వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం పై తూలనాడారు. ఈ చైతన్య యాత్ర మద్దూరుపాడులోని టిట్కో గృహాల సముదాయానికి చేరింది. తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించిన టిట్కో గృహాలను ఇప్పటివరకు లబ్దిదారులకు ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వ పైశాచికత్వానికి నిదర్శనంగా మారాయని మాలేపాటి దుయ్యబట్టారు. అక్కడ కూడా సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. అనంతరం కావలి రూరల్ మండలం రుద్రకోట వద్ద జరుగుతున్న గ్రావెల్ మాఫియాపై సెల్ఫీ ఛాలెంజ్‌ను విసిరారు. గ్రావెల్ మాఫియాను అంతమొందించేంత వరకు నిరంతరం పోరాటం చేస్తామని మాలేపాటి హెచ్చరికలు చేశారు. అక్కడి నుండి అన్నగారిపాలెం పంచాయితీ పూలదరువు గ్రామంలోకి చేరుకున్న చైతన్య రథయాత్రకు గ్రామస్తులు నీరాజనం పట్టారు. పూలదరువు సెంటర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అన్నగారిపాలెం పంచాయితీ ఒట్టూరు గ్రామంలో వేంచేసి ఉన్న ముందరపొట్టెమ్మ ఆలయానికి ఈ చైతన్య రథయాత్ర వెళ్లింది. అక్కడ దేవాలయంలో అమ్మవారికి మాలేపాటి, టిడిపి నేతలు విశేష పూజలు అందించారు. అడుగడుగున వైసిసి ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి మహిళా రాష్ట్రనేత తాళ్లపాక అనూరాధ, టిడిపి మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, మాజీ ఎమ్మెల్యే కంబం విజయరామిరెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, కాకి ప్రసాద్, కుందుర్తి కిరణ్, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, తదితర టిడిపి నేతలు, కార్యకర్తలు భారీస్థాయిలో పాల్గొన్నారు. ఒకవైపు ద్విచక్రవాహనాల ర్యాలీ మరోవైపు పసుపుజెండాల రెపరెపల మధ్య సాగిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్ర అందరిని ఆకర్షించింది. టిడిపి పాటల హోరులో సాగిన ఈ రథయాత్ర అందరిని ఆకర్షించింది.